వారణాసి, మే 27: శ్రీ రామతారకాశ్రమం చెంత నున్న మానసరోవరం మరమ్మతు పూర్తి అయింది. ఇది కొని, కేవ్వెళ్లినా టిదని చెబుతారు. చాలా శిథిలావస్థలో వుండగా భక్తులూ, పండితులూ దీనినిబాగుచేయించుటకు పూనుకున్నారు. స్వామి రామ, త్రిజేంద్ర సరస్వతి కొన్ని నెలలక్రితం ఈమరమ్మతుకు ప్రారంభోత్సవం జరిపారు.

జపాన్‌లో శ్రీ ఎస్. కె. పాటిల్

పరిసాగు పద్ధతుల పరిశీలన

టోకియో, మే 27 : భారత ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, అమెరికానుంచి స్వదేశానికి తిరిగివస్తూ ఇక్కడికి వచ్చారు.

జపానులో పరిసాగు పద్ధతి, ధరల స్థిరీకరణ ఏర్పాట్లు, ప్రభుత్వం వ్యవసాయ పంపిణీ ఏర్పాట్లు పరిశీలించడానికి తాను వచ్చినట్లుగా శ్రీ పాటిల్ చెప్పారు.

శ్రీ పాటిల్ నేడిచ్చట విలేకరులతో మాట్లాడుతూ 1965 జాతీయ దేశానికి ఆహార ధాన్యాల సమస్యలో స్వయంపోషకత్వం సమకూర్చడమే ఆశయాలం ప్రకటించారు. అమెరికా 170 లక్షలటన్నుల ధాన్యాల సహాయం చేయడాన్ని ప్రశంసించారు.

అమెరికాలో ఈ బడంబడిక సమకూర్చిన శ్రీ పాటిల్ కెనడా, మెక్సికోల మీదుగా జపాను వచ్చారు. కెనడా యాత్రికులు శాంతి-శిక్షణ పథకాలు సానుభూతితో పున్నారని, భారత వ్యవసాయాభివృద్ధికి తోడ్పడేందుకు వాగ్దానం చేశారని అన్నారు.

మెక్సికో అధ్యక్షుడు మెక్సికో వ్యవసాయ పద్ధతుల పరిశీలనకు సమకూర్చిన ఉపకారవేతనాలనిచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారని శ్రీ పాటిల్ వివరించారు.

భారత ఆహారమంత్రి ఇక్కడినుంచి బర్మాలోని రేంగూన్‌కు వెళతారు. అక్కడ లక్షటన్నుల బియ్యం కొనుగోలు ఒప్పందం చేసుకుంటారు. తూర్పు లో అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశం జరిగే నాటికి శ్రీ పాటిల్ భారతదేశానికి తిరిగి వస్తారు.

సరిహద్దుల్లో రహదార్లు

న్యూఢిల్లీ, మే 27 : భారత సరిహద్దుల్లో రహదార్ల అభివృద్ధికి నాలు, ప్రణాళికలకనుకూలంగా ఖర్చుగా 130 కోట్ల రూపాయలను తృతీయపంచవర్ష ప్రణాళికలో కేటాయించారు.

బ్రిటిష్ ఓవర్ సీస్ ఎయిర్ వేస్ కార్పొరేషన్‌వారు, ఎయిర్ ఇండియా, ఇఎఎ, ఎంఆర్ మరియు క్వాంటాస్ వార్లతో కలిసి చేయుచున్నది



నేంకొందీ జనులు కొత్త కోలినోస్ సూపర్‌వైట్ చాలామంచి టూత్‌పేస్టు అని చెప్పుచున్నారు. చింతకాదు, ఎందుకనగా, అది పరంపర్యరాలతరబడిగా జరిపిన తీవ్రమైన పరిశోధన ఫలితం.

కొత్త దివ్యమైన రుచి !
కొత్త తెల్ల ట్యూబ్ !

3 చురుకైన శుభ్రపరచే పదార్థములు దీనికితోడు నురుగు !
చాలా పొదుపైనది !
అరఅంగుళం మాత్రమే చాలును !

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LIMITED



దివ్యసౌందర్యం
మహతీలాల్ పాప్లిన్‌లలో

నైలెగిసీ, రుతురాజ్, న్యూ హేమయోగ్
న్యూ కర్మయోగ్, న్యూ మానసయోగ్
డ్రాప్ బాక్స్ అండ్ పాన్సీ పాప్లిన్స్

ది మహతీలాల్ పేన్

వీ. ఎండ్ సన్స్. కం. ఎ. పవిపాలి

లక్ష్మీ భవన్ అనెక్స్
శ్రేష్ఠమైన కాకాహార
కోఆప్. విశ్రాంతి భవనము
6643, రాష్ట్రపతిరోడ్.
సికింద్రాబాద్
ఫోన్: 74202. Saba

పరిశ్రమ పరిశ్రమలు
వివిధభాషలలోనూ పరిశ్రమలపూర్తివివరములు అందుకు అవసరమైనచోట పరిశ్రమలు ప్రారంభించుటకు లభించే ప్రదేశములు తెలపబడి యున్నవి. కొత్తగా ప్రచురితము. రు. 2లు మా. కి. పోస్టేజి రు. 1. Cottage Industry (A. M. 165) Post Box 262, Angoori Bagh, Delhi.



అసంతపురంలో
విద్యుద్దీపాలు
ప్రారంభోత్సవం
కొత్తపేట, మే 26: ఈ తాలూకాలోని అసంతపురం గ్రామంలో కొత్తగా ఏర్పాటైన విద్యుద్దీపాలను సభ్యుడు శ్రీ పుచ్చుంపాక శ్రీరాములు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.
పంచాయతీ సంఘం అధ్యక్షుడు శ్రీ అయినంపూడి సత్యనారాయణ అధ్యక్షతన సభ జరిగింది. కొత్త మెంబరు సభ్యుడు శ్రీ అయినంపూడి వెంకటకృష్ణం చౌదరి కాంగ్రెసు నాయకులకు సన్మానపత్రం సమర్పించారు. నాయకుల ఉపన్యాసానంతరం విందు జరిగినది. (స్వ. వి.)

వేడివలన జబ్బులు
చలువచేసే విధానములు మీ కిరీరారోగ్యము ఈ పానుచేయ లేకున్నయెడల
చరక్
గుల్‌కంద్
(4 విధములైన అనుపానములతో)
లో ఉడుకు తగ్గించుటకు, పైమంటలు తొలగించుటకు వాడండి!
క్రింది జబ్బులకు వాడదగినది
(1) శరీరమంతా మంటలు (2) చెమటకాయలు, యెండగడ్డలు (3) పొట్టుటెస్ (4) మలబద్ధము లేక వేసవులలో వేడివలన కలిగిన మొటిమలు, అనేకం మొదలైనవి.
పేళగల మంగుల పూపు లన్నింటిలో లభించును
చరక్ బాందార్
బొంబాయి-7
పార్టిస్టు: మహావీర్, మోతీ స్టోర్స్, విజయవాడ.



వృద్ధి కాలం క్రితం కామినికి విపరీతాలు కొప్పుగా వుండి కదలక మెదలక ఉండేది. ఫర్తకుగాని కిలలకు గాని పోషణ విషయంలో ఏ పదార్థాలూ చేయక పోయేది. అప్పుడు ఒక స్నేహితురాలికి కుపన్ పాల్సు ఎల్లా ఉపకరించింది అనేకు జ్ఞాపకం వచ్చింది. కనుక ఆమె ప్రతి రూ కుపన్ సేవించ నారంభించింది. కుపన్ త్వరలో ఆమెయొక్క శరీర ప్రకృతియందలి విపరీతమైన పనికిమాలిన పదార్థమును తొలగించి వేసింది దానితోపాటు కొప్పులు పోయినవి. ఇప్పుడు కామిని పూర్ణంగా ఆరోగ్యంతో ఆనందంగావున్నది, అందరూ ఆమె చిత్రాలను చూచి ఆశ్చర్యంగా ప్రశంసించుచున్నారు. కామినులే చేయండి. మంచి ఆరోగ్యంతో బలంగాను బాగుగాను వుండుటకు ప్రతిరోజూ కుపన్ సేవించండి.
కుపన్ సాల్ట్సు
కామినులందరికన్ను, అన్ని బ్రోర్సులలోను దొరుకును.
K. 57



పటిష్ఠమైన, నిస్సలేన రకము గాల్వనైజ్ డ్, కలుపు, ట్రేలు, గొట్టములకు, మరియు బాయిలరీ గొట్టములకు, నీటికి, వ్యర్థపు పిట్టింగులకు వుపయోగించండి.
వివరములకు:
ది మద్రాస్ సర్కిల్ సైన్ డీలర్స్ అసోసియేషన్ లిమిటెడ్.
నం. 6, అర్కిటెక్చర్ వీధి, పి. బి. నెం. 1748
మద్రాసు - 1.
ఫోన్: 3901, 3902, 3203 తంతి: GALVANIZE
మరియు ఇండియాలో ఎస్. టి. ఎల్. పైపులు పోర్ పైపులు
ఇతర అధీకృతులు
బెంగుళూరు, నిజాంరాజ్, విజయవాడ
కోయంబత్తూరు, మంగళూరు, కాన్పూర్
తిరుచ్చి, కుర్నూలు, పాలక్కాడ్, పాలక్కాడ్

నారసాని మ్యూజియమ్‌లో భద్రపరచిన ఏడవ, లేక, ఏనిమిదవ శతాబ్దపు (క్రీస్తుశకం) బౌద్ధవిగ్రహాలు రెండింటిని కేంద్ర పాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ గాంగ్‌టాక్‌లో బౌద్ధధర్మాన్ని టిబెటన్ జనుల, సంస్కృతి మున్నగు వాటిని పోషించే కాంగ్యాల్ ఇన్‌స్టిట్యూట్‌కు బహూకరించారు. ఈ రెండు విగ్రహాలలో ఒకటి (పై చిత్రం) బుద్ధుడికవామనుడు ధర్మప్రబోధం చేసున్నట్లుగా ఉన్నది. రెండవది తన్మపాణి లోకేశ్వరుడు మంత్రప్రసాదం చేసున్నట్లున్నది. ఈ రెండూ సారనాథ్ మ్యూజియంలో చాలా కాలంగా భద్రపరచి వుంచారు.

టర్కీలో విద్యార్థుల రైతుల ఆనందోత్సాహాలు

దేశంలో మామూలు పరిస్థితి

అంకారా, మే 28: అంకారా విశ్వవిద్యాలయ విద్యార్థులు నేడు "అభివృద్ధి నిరోధకులు" హతమైనందుకు ఆనందోత్సాహాలు వ్యక్తంచేస్తూ రాజధాని నగరంలో పెద్ద ప్రదర్శనం జరిపారు: సదట్కీ నిర్మాత కెమాల్ అటాటర్క్ నేలకొలిపిన విగ్రహాన్ని, "నియంతృత్వం-అభివృద్ధినిరోధకత్వం" అనే శీర్షికగల ఈ ప్రదర్శనంలో తూలికెగిలించారు. ప్రధాని అడ్నాన్ మెండెరిస్ ప్రభుత్వం "మరణశాసనం"గా నృత్యగీతాలాపన చేశారు: విద్యార్థులు వెంట వారి ప్రొఫెసర్లు కూడా ఈ పూరేగింపులో పాల్గొన్నారు.

విద్యార్థి ప్రదర్శకులను ఉత్సాహపరుస్తూ, హర్షధ్వానాలు చేస్తూ వేలకొలదుంది పౌరులు అంకారా రాజబాటలలో బారులుతీరి నిలిచి, జేజేలు చెప్పారు. ఈ విద్యార్థి ప్రదర్శకులు ముందుగా రాజకీయశాస్త్ర విద్యాపీఠ భవనముందు పిలేడుచేసి, నినాదబలాల కొత్తవాలుమం పైపుకు పోతూ వుండగా ఆల టర్క్ చౌరస్తా యాపత్తు జనసమూహం లోకీటకిటలాడిపోయింది. బహుళంగా జయధ్వానాలు, హర్షధ్వానాలు వినబడ్డాయి:

విద్యార్థులు ఈ ప్రదర్శనంలోకి అన్నిరకాల స్కూళ్లు, కాలేజీలు తీసుకువచ్చారు, టర్కీలోని అమెరికా రాయబారి జలంనుంచి తెచ్చిన ఒక అంబులెన్సు కొరుకూడా దీనిలో వుంది. విద్యుల్లో కొందరు వున్న పౌనికులు ఈ పూరేగింపును సాగనిచ్చారు. పతాకలతో సుందరంగా అలంకరించబడి, పండుగ వాతావరణంలో కొనసాగిన రాజధానినగరంలో ఎక్కడా ఒక పోలీసు కూడా కనపించలేదు.

సుకొన్నాన్ని నేడు తెలిసాయి. కొన్ని జ్ఞాపకాలన్నీ మూసివున్నాయి. రాజకీయ నాయకుల బహుళ ఖర్చులను ఆఫీసర్లు పరిశీలిస్తున్నారు. నిధులలో మోటారు కార్లను తిరగనిస్తున్నారు. కొన్ని పాలను పెట్టకొనడానికి పనుకభాగంలో వుంచే ఉక్కు తలుపుతీసి వుంచాలనిపేర్కొంటారు. ఇదాక్ మాజీ ప్రధాని సూలీ-ఇల్-సయ్యదీ, ఇదాక్ లో పౌనిక విప్లవం జరిగినప్పుడు బాగ్దాద్ నుంచి కారులపక డక్కీలో పక్కి తప్పించుకొని పారిపోవడాన్ని గుర్తుచేసుకొని టర్కీ సైన్యాధికారులు ఈ ఉత్తరవు జారీచేసి వుండవచ్చు అదీకాక విగ్రహాలు కూడా ఒక్కమాటే మంత్రి ఇలాగారి పాతూ వుండగా అరెస్టుచేశారు.

టర్కీ నుంచికూడా పౌనిక విప్లవం వార్త విడుగానే వెళ్ళుకుంటి ఉన్న రాజధానులలో చలనంలేని తప్పించుకు పారిపోయారని తెలుస్తున్నది. ఇందులో ఒకరూ మాజీమంత్రిపై జాతీయవాది ఉదయం ఇంటినుంచి వెళ్ళిపోయాడట ఇంతవరకు అతనిని చూడలేదు.

గ్రామాలనుంచి రైతులజట్లు

విద్యార్థుల పిలుపుతో వేడుకలలో పాల్గొనడానికి గాను చుట్టుపట్ల గ్రామాలనుంచి వేలమంది టర్కీ రైతులు బస్సులు, లారీలలో రాజధానికివచ్చారు. వారు ఆనందంతో పులకించిపోతూ, గుంపులుగా నిలబడుతూ పైనికులను, ముఖ్యంగా పౌనిక విద్యార్థులను చూచి హర్షధ్వానాలు చేస్తూ కేరింతలు కొట్టారు.

పిల్లలు నేడు మామూలుగా పాఠశాలకు వెళ్ళడం ప్రారంభించారు. మెండెరిస్ ప్రభుత్వం నిషేధాజ్ఞలు తొలగించడంతో పనిపాటల పత్రికలు నేడు మామూలుగా ప్రచురంకాగించాయి. మెండెరిస్ ప్రభుత్వం జైలులో పెట్టిన పెక్కుమంది జర్నలిస్టులుకూడా నేడు విడుదల అయినారు. ఎప్రిల్ 28 న జరిగిన ప్రదర్శనాలలో అనుమతి పొందినవిద్యార్థులకు ఇన్సాంబుల్ విశ్వవిద్యాలయ అధికారులు పాత్రక చిహ్నం పెలకోల్పాలని, నిషేధం తొలగిన వెంటనే ప్రచురించబడిన పత్రికలు ఆ పేజీలు పత్యేకమైన వ్యాసాలు (వ్యాసాలు, ప్రదర్శనలపై కొల్పులు సాగించబడానికి పోలీసులకు ఉత్తరువుచేసిన పెక్కుమంది పోలీసు ఉన్నతాధికారులను పౌనిక ప్రభుత్వం అరెస్టుచేసిన వార్తలను కూడా పత్రికలు ప్రచురించాయి

మొత్తంమీద పౌనిక విప్లవం జరిగిన 24 గంటలలోనే, పత్రికలలోను, ప్రజలలోను కూడా పౌనిక ప్రభుత్వాధినేత జనరల్ గుర్సెల్ ను గురించి ప్రశంసల వినవస్తున్నాయి. ఆయన నిజాయితీ, గుణగణాలు అందరూ మెచ్చుకుంటున్నారు.

మెండెరిస్ అనుచరులకు

పైనిక ప్రభుత్వం హెచ్చరిక

టర్కీలో "జారిపోయినవారు" నిత్తడానికి ఎలాంటి ప్రయత్నాలు చేసినా "ఉద్ధృతంగా అణచివేయడం" తప్పదని పౌనిక ప్రభుత్వాధిపతి జనరల్ గుర్సెల్ నేడొక ప్రకటనచేశారు. ప్రస్తుతం రక్షణకోసం నిర్బంధంలో వున్న మాజీ-మంత్రులకూ, ఉన్నతాధికారులకు ఎలాంటి ప్రమాదం లేదనీ, గాగా అవిరిని పనురించే ప్రయత్నాలు జరిగితే ఈ అధికారుల ప్రాణాలకు ప్రమాదం రావచ్చునని కూడా దీనిలో హెచ్చరిక జరిగింది.

టర్కీ జార్జ్ మెంటు అధ్యక్షుడు రఫీక్ కొరలన్ ను అరెస్టుచేసి, ఆయన ఇంటిలో శోధించారు. పాయుధ పోలీసు పహరాలను పెట్టారు కాపలా వుంచారు.

అంకారాలో యుద్ధకళాశాల ఆవరణలో పేర్కొన గడులు మాజీ ప్రభుత్వానికి సంబంధించినవి వుంచారని.

మాజీ-అధ్యక్షుడు శ్రీ జెలాల్ బయార్ అధ్యక్షుభవనంలో నే వుంచారు. కొనిచుటూ టాంకులను, సాయుధబలాలను కాపలావుంచారు.

అధ్యక్షుడు పదవికి రాజీనామాచేయమని, శ్రీ జెలాల్ బయార్ ను అరెసు చేయడానికి వెళిన పైన్యాధికారి కోరగా, అలా చేయడానికి ఆయన నిరాకరించాడట రాజీనామా చేయనవసరానికి అర్థంలేదని పరిశీలకులు అంటున్నారు.

ప్రధాని శ్రీ మెండెరిస్ ను అరెస్టు చేసినవిషయాలు, పైనికులు ఆయనను పోలీసుగా వుండగా పన్నెండు రోజుకు. ఇలా చేస్తారు. ఏమిచేశారనిఅన్నాడు అరెసు అనంతరం శ్రీ మెండెరిస్ ప్రధాని పదవికి రాజీనామాచేశాడు. అయనమీద ఫిర్యాదులు వుంటే విచారణకు ఇక్కడ కోర్టులో హాజరు పెట్టగలరని పౌనిక ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

విద్యార్థులు, పైనికులు కలిసి నేడు పాఠశాలమీదికి ఉత్సాహంగా కొల్పులు జరిపేసిన అనంతరం, ఇక ప్రచ్ఛన్నులు అవసరమని, ఎప్పటి పనులకు వారు వెళ్లిపోవాలని పౌనిక ప్రభుత్వం ప్రకటించడంతో ఎక్కడి జనాలక్కడి మామూలు పనులలో నిమగ్నులు కావడానికి వెళ్లిపోయారు.

టర్కీ విమానాశ్రయాలనుంచి అంతర్జాతీయ విమానాల రాకపోకలు మామూలుగా సాగుతున్నవి. కొనిటర్కీ కొరుకలు వారిలో ప్రయాణం చేయనిస్తున్నారు లేదు టర్కీ విమానాలు కొలంబో తిరగడం ప్రారంభించాయి కమ్యూనిస్టు వ్యవస్థలో మనమో అన్న సినిమాహాళ్లు మామూలుగా చిత్రాలు ప్రదర్శిస్తున్నవి. దుకాణాలలో సుబ్బాలు ఆకర్షిస్తున్నారు. అటలు గ్రంథం పెట్టలు మాత్రం నిషేధించారు.

గ్రీసు-టర్కీల మధ్య పైళ్ళ వాతావరణం మామూలుగా ప్రారంభమైనాయి. అయితే అనిశ్చయంగా కదులుతున్నట్టు ఎల్లప్పుడు వంటి వార్తలు వచ్చాయి.

తెలంగాణా రాజకీయ బాధితులకు భూములు

5 ఎకరాల మాగాణి లేక 10 ఎకరాల మెట్ట

ఇవ్వాలని ప్రభుత్వాదేశం

హైదరాబాదు, మే 28: తెలంగాణా ప్రాంతంలోని రాజకీయ బాధితులకు తమ అధీనంలోని భూములనుంచి ఒక్కొక్కరికి 5 ఎకరాల మాగాణిగాని, 10 ఎకరాల మెట్టగాని ఉచితంగా ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది. అయితే ఈ భూములలో ఉండే చెట్టుకు, భవనాలకు, తదితర నిర్మాణాలకు రాజకీయ బాధితులు పరిహారం చెల్లించవలసే కాక సర్వేరాళ్లు వేయడాని కయ్యేఖర్చులు కూడా భరించవలసి ఉంటుంది.

ఈ సందర్భంలో "రాజకీయబాధితులు" అంటే, స్వాతంత్ర్య సమరయోధులనకు భారతజాతీయ కాంగ్రెసు అధ్యక్షత్వానని, లేక దాని అనుమతితో గాని, హైదరాబాదు రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షత్వానగాని లేక దాని అనుమతితో గాని ప్రారంభించిన ఉద్యమాలలో పాల్గొనినవారు, ఎంతో కొంతకాలం కారాగారశిక్ష అనుభవించినవారు అని అర్థం. ఆ ఉద్యమాలలో మరణించిన వారికు టుంబ సభ్యులు, ఉద్యమాలలో పాల్గొనని కొంతకాలం తరువాతి మరణించిన వారి కుటుంబసభ్యులు కూడా ఈ భూములను పొందవచ్చు. అయితే ఏ వ్యక్తి కుటుంబానికి మొత్తంమీద 5 ఎకరాలమాగాణి, లేక 10 ఎకరాల మెట్టకంటే ఎక్కువ భూమి ఇవ్వరాదు. జాతీయ కాంగ్రెసు పట్టు ఇప్పుడు భూమి లేనివారు ఈ భూములు పొందటానికి అనర్హులు.

దీనికు ఈ మాటలు జాతీయ కాంగ్రెసు అధ్యక్షత్వానగాని లేక దాని అనుమతితోగాని, హైదరాబాదు రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షత్వానగాని, దాని అనుమతితోగాని ప్రారంభింపబడినట్లు పరిగణిస్తారు: సహాయ నిరాకరణోద్యమం (1921); జాగపూర్ జెండా సత్యాగ్రహం; సైమన్ కమీషన్ బహిష్కరణోద్యమం (1928-29); పూర్ణ సతాంత్రగ్రహం (1930); శాసనోల్లంఘన ఉద్యమం (1933); వ్యక్తి సత్యాగ్రహం (1940-41); క్విట్ ఇండియా ఉద్యమం (1942); హైదరాబాదు సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడానికు హైదరాబాదు రాష్ట్రకాంగ్రెసు సాగించిన ఉద్యమం.

భూములు పొందటానికి అర్హులైనవారు ఈ పత్రికా ప్రచురించబడిన మూడు నెలలలోగా తమ పేర్లిచ్చి దరఖాస్తులు పంపుకోవాలి. అతడువారి నచ్చే దరఖాస్తులను స్వీకరించరు. ఈ దరఖాస్తులలో తాము కోరుకునే భూముల వివరాలు, రాజకీయ బాధితులుగా తాము అనుభవించిన కారాగార శిక్షల వివరాలు (వీటిని దృవపరుస్తూ జిల్లా కాంగ్రెసు సంఘాలు ఇచ్చిన సర్టిఫికెట్లు జతపరచాలి) అభ్యర్థులు పేర్కొనాలి.

ఈ దరఖాస్తులను తహశీల్దార్ తనిఖీ చేసి, నెలరోజులలోగా ఉత్తరువు జారీచేస్తారు. ఉత్తరువుపై కలెక్టరు దరఖాస్తుదారులకు, కలెక్టర్లకు మూడు రోజులలోగా అందజేస్తారు.

తహశీల్దార్ జారీచేసిన ఉత్తరువు మూలంగా సవరపడినవారు ఉత్తరువు జారీ అయిన 15 రోజులలోగా డివ్యూటీ కలెక్టరుకు అప్పీలు దరఖాస్తులు పెట్టుకోవాలి. అవి దాఖలైన 15 రోజులలోగా డివ్యూటీ కలెక్టరు తీర్పుచెబుతారు.

ఈ సందర్భంలో డివ్యూటీకలెక్టరు చేసిన తుదినిర్ణయమైనా, స్వయంగా గాని, లేక రాజకీయ బాధితులు పంపుకునే దరఖాస్తులపైగాని జిల్లాన్యాయస్థానాలకు అయినదీ, కాదనిదీ నిర్ణయించేహక్కు ప్రభుత్వానికి ఉంటుంది.

లెక్కల తనిఖీశాఖ ప్రాధాన్యం

రాష్ట్రపతి ప్రసంగం: చందా సేవా ప్రశంస

సిమ్లా, మే 27: శ్రేయోరాజ్య వ్యవస్థలో ప్రభుత్వ కార్యకలాపాలు పెరుగుతున్నకొద్దీ లెక్కల తనిఖీ (ఆడిట్) చాలా ప్రధానమైనదనీ, ఆశాఖ రాగద్వేషాలకు అతీతంగా, స్వతంత్రంగా సమర్థంగా వ్యవహరించాలని రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు.

ఈ విధంగా పనిచేయవలసిన మరి రెండుశాఖలలో ఒకటి న్యాయపాలన శాఖ అనీ, మరొకటి ఉద్యోగియోగ్యతా నిర్ణయ మండలి (పబ్లిక్ సర్వీస్ కమిషన్) అనీ రాష్ట్రపతి పేర్కొన్నారు.

ప్రస్తుతం మన దేశంలో ఈ మూడు శాఖలలో ఏ ఒక్కటీ కూడా అది వ్యవహరించవలసినంత తీరుకు భిన్నంగా వ్యవహరిస్తోందని అనటానికి ఆస్కారం లేదని కూడా రాష్ట్రపతి అన్నారు.

రాష్ట్రపతి ఇవ్వాళ ఇక్కడ భారత లెక్కల తనిఖీ శాఖకు చెందిన కొత్త ఉద్యోగుల సభలో ఉపన్యసించారు. ఈ ఉద్యోగులంతా తమ తమ విధులను బాగా అవగాహన చేసుకొని, నిష్పక్షపాతంగా వాటిని నిర్వహించాలనీ, తమకు ముందువున్న వారు ఎంత బాగా పనిచేశారో తాము కూడా అంత బాగా పనిచేయాలనీ ఆయన అన్నారు.

భారత ఆడిటర్ జనరల్ కాంట్రోలర్ అయిన శ్రీ ఎ. కె. చందా ఆపదవిని అయినకు గౌరవం కలిగించేటట్లుగానూ దేశానికి లాభం కలిగించేటట్లుగానూ నిర్వహించారని ఈ ప్రసంగంలో రాష్ట్రపతి ప్రశంసించారు.

భద్రాద్రిలో యాత్రికుల వసతి గృహానికి విరాళం

తెనాలి, మే 28: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యదర్శి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య అధ్యక్షతను సమావేశమై శ్రీ భద్రాద్రిలో బ్యాంకు పేరుతో యాత్రికుల వసతి గృహం నిర్మించేందుకు రు. 10,000 విరాళంగా ఇవ్వాలని తీర్మానించారు. పల్నాడు బ్రాంచి తంగెడ గ్రామంవద్ద కృష్ణా నదిపై ఇటీవల జరిగిన భూరి పెద్ద వరద ప్రమాదంలో మునిపోయిన వారి కుటుంబాలకు సహాయార్థంగా రు. 500 విరాళము ఇచ్చుటకు కూడా తీర్మానించారు. (స్వ. వి.)

పరీక్షాలయాల ముందు పికెటింగ్

కలకత్తాలో విద్యార్థుల చర్య

కలకత్తా, మే 27: బి. కాం పరీక్షకు వెడుతున్న విద్యార్థులు సుమారు 200 మంది నేడు పరీక్షాలయాలముందు పికెటింగు జరిపారు. ఇంగువల్ల వివిధ పరీక్షలకు వెడుతున్న 700 పైచిలుకు మందిలో 400 మంది మాత్రమే పరీక్షకు హాజరుకాగలిగారు. అదీ పోలీసుల కాపలాతో.

నిన్న బి. కాం. పరీక్షలో అడ్వాన్సుడి అకౌంటెన్సీకి సంబంధించిన ప్రశ్నాపత్రాలు చాలా కఠినముగా ఉన్నాయట. అని అట్లా వున్నందుకు నిరసనగా ఆ పరీక్షకు వెడుతున్న దాదాపు సుమారు 800 మంది విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలరీ మీదికీ, పరీక్షాధికారి మీదికీ దండెత్తి వెళ్ళి నానాగడ్డంతూ చేశారు. వారి వారి కలేజాలలోని కుర్చీలూ, బల్లలూ విరగగొట్టారు. రేపు జరగబోయిన పరీక్షలు ఆపివేయాలని చెప్పారు.

అధికారులు ఆ విధంగా ఇవ్వాళ జరిగే పరీక్షలను ఆపనందున విద్యార్థులు ఈ పికెటింగ్ జరిపారు.

ఈ హింసాత్మక జరగవలసిన పండితేటు ప్రత్యేక పరామర్శలో ఈ సంఘటనలన్నీ దర్శించబడ్డాయి. ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. కె. సిద్దాంత పనేటి రెపటి సమావేశంలో విద్యార్థుల అక్రమ ప్రవర్తన గురించి ఒక ప్రకటన చేస్తారని తెలిసింది.

పశ్చిమ సరిహద్దు నిర్ధారణ

సంప్రతింపులు వాయిదా

భద్రాచలం, మే 27: భారతదేశపు పశ్చిమ సరిహద్దు నిర్ధారణకు ఇక్కడ ఏర్పాటైన పాక్ భారత ప్రభుత్వోద్యోగుల సమావేశం బుధవారంనాడు ఒక్క అర్ధగంటసేపు మాత్రమే జరిగి ముగిసిపోయింది.

ఈ సంప్రతింపులు మళ్ళీ జూన్ మొదటి వారంలో జరిగగలవని తెలిసింది.

భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలు ఈ సరిహద్దు విషయంలో ఆసుధ్య ఒప్పందానికి వచ్చిన్న పంగతి తెలిసిందే. దరిమిలాను రెండుదేశాల పశ్చిమ సరిహద్దు సరిహద్దు గుర్తు పెట్టి, అక్కడక్కడ స్తంభాలు కూడా పాతించారు. అయితే భారతదేశం ఎంత మేరకు పాకిస్తాన్ వశం చేయవలసి వుంటుందో తెలిపే రెవెన్యూ రికార్డులను ఆదేశపు ప్రతినిధులు తీసుకురానందున ఈ సమావేశంలో ఏదీ ఫైనల్ చేయటానికి వీలు లేకపోయింది.

సర్క్యూట్ సదస్సు ప్రవాహమార్గంలో ఈ మధ్య మార్పువచ్చినందున మహాకాని గ్రామంతాలూకా 12000 ఎకరాల ప్రాంతం పాకిస్తాన్లోకి పోయింది. ఆ ప్రాంతాన్ని పశ్చ చేసేందుకు భారతీయ ఉద్యోగులు త్వరలో వీటిని దాటి అవతలికి వెళ్ళినున్నారు.

26 వేల అడుగులపరకు ఎక్కిన చైనా బృందం

హాంకాంగ్, మే 29: కిందటిమంగళవారంనాడు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన ముగ్గురు చైనీయులతోగూడా సుమారు 28 మంది చైనా బృందంబాగా 8100 మీటర్లు (సుమారు 26584 అడుగులు) పర్వతపరకు అధిరోహించగలిగినట్లు నవచైనా వార్తాసంస్థ ఇప్పుడు బట్టబయలుచేసింది.

ఉపాధ్యాయులు ఒకే సంఘంలో చేరాలి

కాసనసభ్యుడు శ్రీ కొండయ్య చౌదరి సలహా

కంగుపూడు, మే 28: తాలూకా ప్రాథమికోపాధ్యాయ బహుళధి ఇటీవల ఇక్కడ జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగింది. తాళ్ళరేవు డివ్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. త్రినివాసరావు సభ కార్యక్రమం జరిపారు.

జాటీ ఉదయం శాసనసభ్యుడు శ్రీ డి. కొండయ్య చౌదరికి, శాసనపరిషత్తు సభ్యుడు శ్రీ ఎస్. రామకృష్ణయ్యకు సన్మానం జరిగింది. సభకు కోనసీమ ఉన్నత పాఠశాల అధ్యాపకుడు శ్రీ మాణిక్యాలరావు అధ్యక్షతవహించారు. ఆంధ్ర ప్రాథమికోపాధ్యాయుల సంఘ కార్యదర్శి శ్రీ కె. లక్ష్మీకాంతరావు ప్రతినిధులకు సన్మానితులకు ఉపన్యసించినవారికు స్వాగతం చెప్పారు. శ్రీ కె. నాగభూషణరావు సన్మానపత్రం చదివారు.

శ్రీ కొండయ్యచౌదరి ఉపాధ్యాయ సంఘం తనకు జరిపిన సన్మానానికి కృతజ్ఞతతో వల్లడించారు. ఉపాధ్యాయులందరు ఒకేసంఘములో చేరాలనీ వివిధ సంఘములుండుటవలన ఉపాధ్యాయులకు హానికరమని చెప్పారు. శ్రీ శంకరాలు రామకృష్ణయ్య మాటలాడుతూ ఈ సన్మానం వ్యక్తిగతముగా తనకే గాక తెలుగు ఉపాధ్యాయ సంఘమునకు జరిగినట్లుగా భావిస్తున్నామన్నారు.

మధ్యాహ్నం శ్రీ పి. కొండయ్య (జిల్లా ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు) అధ్యక్షతను ప్రతినిధుల సమావేశం జరిగింది. తాలూకాలోని 10 శాఖలనుంచి 70 మంది ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ ఆర్. వీరాచారులు (జిల్లా సంఘ ఉపాధ్యాయులు) సభను ప్రారంభించారు. శ్రీ శంకరరావు రామకృష్ణయ్య (కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్) ఉద్యమ చరిత్రను సమీక్షించారు. కార్యదర్శి నివేదిక సమర్పించారు. సంఘ సూత్రాల కార్యవర్గానికి కింద సభ్యులు ఎన్నికయ్యారు: (రేయింబవళ్ల బి. నరసింహులు (అధ్యక్షుడు), కె. నాగభూషణరావు (ఉపాధ్యక్షుడు) ఎన్. పాంచజన్యరావు (కార్యదర్శి), ఆర్. వి. సుబ్బారావు, కె. యల్. నరసింహారావు (సంయుక్త కార్యదర్శులు) సభలో 10 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

అదుపరి శ్రీ బి. రామసుబ్బయ్య చిత్రవస్తు ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు.

పాయంత్రం శ్రీ ఎ. వి. సుబ్బారావు అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ ఎం. మాణిక్యాలరావు సభ ప్రారంభించారు. శ్రీ వి. రామసుబ్బయ్య నేటి విద్యా విధానాలు, సూర్చీ, ఉపాధ్యాయుల కర్తవ్యములను గుర్చి మాట్లాడారు. ఆంధ్ర సంఘ ఉపకార్యదర్శి కె. నాగభూషణరావు సందేశసమర్పణం చేశారు. రాత్రి విద్యుదీపకాంతిలో ప్రదర్శనలకు డాక్టరువి. వై. శాస్త్రి రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ యన్. పాంచజన్యరావు సందేశసమర్పణం చేశారు.

మంగళగిరి పాఠశాల పూర్వవిద్యార్థి సంఘం

మంగళగిరి, మే 28: చింతలపాటి కనకయ్య పేర్నున్న తమ పాఠశాల పూర్వవిద్యార్థి సంఘం 11 వ వార్షికోత్సవం ఇటీవల జరిగింది. సంఘ సూత్రాల కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు: అధ్యక్షుడు—శ్రీ నీలి సుబ్రహ్మణ్యరావు, ఉపాధ్యక్షులు—శ్రీ కొండ్రు శ్రీరామకృష్ణ, కార్యదర్శి—శ్రీ కోరా రాఘవరావు, సహాయ కార్యదర్శి—శ్రీ ఆర్. కె. కాన్. కోటయ్య, కోశాధికారి—శ్రీ పెనిగళ్ల మల్లయ్యరావు; సభ్యులు—శ్రీయుతులు జా మర్ల పదాశివరావు, కె. శంకర్, గోలి కనక రామచంద్రరావు; జ జనం కోటిరామమూర్తి; జంజనం శ్రీరామమూర్తి. (స్వ. వి.)

4 తెలుగు జానపద నాటికలకు కేంద్ర ప్రభుత్వ బహుమతులు

గేయ నాటక విభాగం పోటీలో హిందీ రచనలకే ప్రథమ బహుమతి

న్యూఢిల్లీ, మే 28: కేంద్ర సమాచార ప్రాడ్‌కాస్టింగ్ శాఖ బాలురు గేయ, నాటక విభాగం, దేశీయ భాషలు అన్నిటిలోను విశ్వవిద్యాలయ జానపద నాటికల పోటీ 1958 సంవత్సరం బాగా 28 నాటికలకు బహుమతులు లభించాయి.

ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకొందినవాటిలో నాలుగు తెలుగు నాటికలు ఉన్నాయి.

ఈ పోటీ నాటికలు, అనూ ప్రాంతంలోని అధికారిక మైన జానపద శైలులో రంగం మీద ప్రదర్శన అవుటంగా ఉండాలన్న నిబంధనతో పోటీచేయవలసి వుంది. ఈ నాటికలను నిపుణుల సహాయంతో పరిశీలించి ఉత్తమమైన వాటిని నిర్ణయించారు.

హిందీలో వచ్చిన రెండు నాటికలు మినహా ఇతర భాషలలోని నాటికలకే ప్రథమబహుమతి కేటాయించారు. ప్రథమ బహుమతి పొందిన హిందీనాటికలు రెండూ కూడా ఉత్తర భారతానికి చెందినవి కావడం గమనార్హం.

హిందీ యేతర గ్రంథకర్తలు రాసిన నాటకాలు రెండు ప్రత్యేక బహుమతులకు ఎంపికచేయబడ్డవి.

బహుమతులు గెలుచుకొందిన నాటికల్లో ఈ క్రిందివి ఉన్నాయి.

విద్యుల్లేఖ (తెలుగు) శ్రీ పింజమూరి శేషారావు: పంటపొలం (తెలుగు) శ్రీ పరుచూరి కోటిదాసు ద్వితీయ బహుమతి రు 750 చొప్పున బహుమతి పొందినవి. ముద్ద విజయము (తెలుగు) శ్రీ అడ్డంకి శేషరావు. పలుకుబాట (తెలుగు) శ్రీ కొటారి రంగనాథరావు తృతీయ బహుమతి రు 500 చొప్పున ఇవ్వబడ్డాయి. మొత్తం మీద ఈ నాటికలు ఆధునిక నాటకాలకు ఎంతో ఆదరణీయమైనవి.

ఇంకా తమిళము, కన్నడము, మళయాళ భాష

అధినాయక సమావేశంలో చైనా, భారత్, ఇండోనీసియాలకు స్థానం

కృశ్చేవ్ సూచన: అమెరికా వైముఖ్యం

యు-2 విమాన ఉదంతం: తప్పు ఒప్పుకొనని పాకిస్తాన్‌కు

రష్యా ప్రధాని హెచ్చరిక

మాస్కో, మే 28: ఈసారి జరిగే అధినాయక సమావేశంలో చైనా, భారత్, ఇండోనీసియా, బహుశా ఇతర ముఖ్యదేశాలు కూడా పాలొనదగునని సోవియెట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ నే డిక్కడ సూచించారు.

"ఆరు, లేక, ఎనిమిది నెలలలో జరుగగల అధినేతల సభకు పాలనిగొప్పరాజ్యాల నాయకులను ఆహ్వానించవలసిన అగత్యం పాశ్చాత్యరాజ్యాలు గుర్తించే సమయమాసన్నమైనది. వాటికి ఆహ్వానించడం న్యాయం, ధర్మం" అని కూడా ఆయన అన్నారు.

సభకు అరు నెలల వాతావరణం ఏర్పడుతుందని తాను భావించడం న్యాయం, ధర్మం అనే నేనలదని విశదం చేశారు.

పాశ్చాత్యదేశాల కార్యక్రమాలకు వ్యతిరేకంగా తూర్పు యూరోపియన్ కమ్యూనిస్టు కార్యక్రమాలకు ఆధారమైన ఆధిపత్య సభలో విదేశాధినాయకుల గంటలపేర్ల ఉపన్యసించారు.

పారిస్‌లో ప్రాక్పశ్చిమ రాజ్యాల అధినాయక సమావేశం విఫలమైనందుకు అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ కారణమని శ్రీ కృశ్చేవ్ పునరుద్ఘాటించారు. సోవియెట్ రష్యాపై అమెరికా గూఢచారి విమానాన్ని పంపడం యుద్ధానికి దురాక్రమణే అని సూచిస్తూ చెప్పారుకూడా.

చర్చలపట్ల రష్యా ఆసక్తి

శ్రీ కృశ్చేవ్ తన ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు:

"సోవియెట్ యూనియన్‌పై అమెరికా పాల్పడుతున్న దురాక్రమణ చర్యలను గురించి విశ్వరాజ్య సమితిలో ప్రస్తావించబోతున్నాము.

"నిరాయుధీకరణ గురించి, అణ్వాయుధ పాటవ పరీక్షల నిషేధం గురించి చిత్తశుద్ధితో సంప్రతింపులు కొనసాగించేందుకు రష్యా సిద్ధంగానే వుంది. అయితే అమెరికా కనక తిరిగి అణ్వస్త్ర పరీక్షలను ప్రారంభిస్తే రష్యా కూడా అందుకు ఉపక్రమించగలదు.

"అమెరికన్ మిసైల్ స్థావరాలు వున్న దేశాలను ప్రత్యేక హెచ్చరిక చేయవలసి వున్నది. వాడుకునగాని, కుటిలదురాక్రమణలకుగాని ఆ స్థావరాలు ఉపయోగపడితే రష్యా తన శక్తి మంతా వినియోగించి ప్రతీకార చర్యలు తీసుకోగలదు.

"ఇక బ్లైన్ సమస్య పరిగణలోనికి తీసుకుని తీర్పు ఇవ్వగోరితో శాంతి ఒప్పందం చేసుకోవడే ఉద్దేశం పోవియెట్ యూనియన్‌కు లేదు.

ఐక్ దిగిన "డిసిబి"

"అమెరికా భవిష్యద్విధానం ఎలా వుండా అన్న విషయంపై అమెరికాలో కుమ్ములాట జరిగినట్లు కనిపిస్తున్నది. ఇంకా అనేక రంగాలలోకూడా ఇటువంటి తీవ్ర విభేదాలు వ్యక్తమవుతున్నవి.

యు-2 గూఢచారి విమాన ఉదంతం గురించి మూడు ముక్కలు: ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు దగిన ఊబిలోనుంచి అత్యంత క్లిష్ట స్థితినుంచి - బైటపడకుండా చేసే ఎటువంటి చర్యనూ తీసుకోరాదని మేము నిశ్చయించాము.

గూఢచారి విమాన పయనం గురించి శ్రీ ఐసెన్‌హోవర్‌కు తెలియకుండుగాక. అట్టి చర్యను ఆయన ఆదేశించరుకూడా. అమెరికా సైనిక ప్రధాని కార్యాలయంలోని తిలక్షణ కలిగిన అధికారులు, రహస్యాన్వేషణే లక్ష్యంగల ఆర్మీస్ డక్లాస్ యు-2 విమాన విహారాలకు బాధ్యులై వుండాలి.

శ్రీ ఐసెన్‌హోవర్ పై నింద లేదు పడకుండా ఉండేందుకు లిగించిన అబద్ధాలను ఆయన వినియోగించుకోవలేదు, పైగా గూఢచారి విమానవిహారానికి తానే ఉత్తరువులు యిచ్చానంటూ ముందుకు వచ్చారు. ఆ సమాచారంగురించి తనకు తెలుసునంటూ ప్రపంచానికి మొదట తెలిపారు.

"ఇక అటువంటి విమానాలను పంపబోమని ఐక్ యిచ్చిన మాట మీద పెట్టి లెడంతి గందరగోళం ఉత్పన్నమవుతున్నది ముందు గూఢచారి విమానాలను పంపడం నిలిపివేయడానికి. తర్వాత ఎలా జరగకుండేటట్లు ఐక్ పంపబోవడం నిలిపివేయడానికి. ఇదంతా చూడబోతే యజమాని శీతకుని లెంపలు వాయించి బుగుపుబ్బులు జేబులో దోపినట్లున్నది.

"ఇదివరకు కచ్చితంగా అమెరికా గూఢచారి విమానాలను ఎగురగొట్టిన పాయింటు మాత్రమే కాదు, అవి మాలా మాలా ఎత్తుగా కళ్లపందుబల్ల కాలుకుల్చలేక పోయాయి.

"గూఢచారి ప్రయోజనం చిట్టబడం కేసేంగుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అంగీకరించి ఆకాశదారుల నిర్బంధాన్ని స్వేచ్ఛాగూడ కరోనా పథకాన్ని నా మిత్రుడు శ్రీ ఐసెన్‌హోవర్ తిరిగి ప్రతిపాదించాలి.

ఈ సందర్భంలో ఒక్క విషయం కూడా ప్రస్తావించాలి. పోవియెట్ సరిహద్దులపై అతిక్రమణను దురాక్రమణగా జరిగిస్తాము. మా భద్రతకోసం అవసరమైన దళాలను తిప్పుకొంటాము."

ఐక్‌పై నిశిత విమర్శ

"అధినాయక సమావేశంలో పాల్గొనేందుకు సోవియెట్ ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా వున్నది. అయితే గూఢచారి విమానాన్ని సమర్థించి "నా జోకిలు మొదటి గూఢచారిని పేలు" అని సూచించిన అధ్యక్షుడితో మేము చర్చించజాలము.

"గూఢచారి విమానాలను గురించి ఐక్‌కు ముందే ఏమీ తెలియదని ఇప్పటికీ నా నమ్మకం. కాని ఆయన అధ్యక్షుడాయే. తన దేశంలో ఏమి జరుగుతున్నదో తనకే తెలియదని ఎలా ఒప్పుకొంటాడు? తనను ఒప్పుకోనకపోయినా ఐక్‌కు రెండు విధులున్నవన్న సంగతి జ్ఞప్తికి తెస్తాను. అందులో ఒకటి గాల్ఫ్ (ఆట) ఆడడం రెండవది అధ్యక్షుడి విధులు నిర్వహించడం. అయితే ఈ రెండోది మొదటిదానికి అనుబంధం మాత్రమేలెండి!

"ప్రెంచి అధ్యక్షుడు డిగాల్‌తోను బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌తోను నేను ప్రాథమిక సమావేశాలు జరిపినప్పుడు అమెరికా తప్పుపట్టినట్లుగా వారు ఒక్క పరిస్థితిలో వున్నప్పటికీ అధినాయక సమావేశంలో పాల్గొనడంలో వారికి నిజమైన ఆసక్తి వున్నదనుకొన్నాను.

"రష్యాతో అమెరికా ప్రాథమిక సమావేశాన్ని వారు ఏర్పాటుచేసుకున్నారనుకోన్నాను. కాని ఐక్ ఆ అంకాలన్ని పద్ధతిలోనూ చేసుకోదలచలేదు. నేను (కృశ్చేవ్) ఆయనను చూడదలచలేదని ఐక్ చెప్పినట్లుగా విని ఆశ్చర్యపోయాను.

"క్వెంప్ జేవిడ్‌లో నేను ఐక్‌ను కలుసుకొన్నప్పుడే అమెరికా గూఢచారివిమాన సంగతి ప్రస్తావించాలనుకొన్నాను. కాని అప్పుడు ఆయనను నేను "మిత్రమా" అని సంబోధిస్తూ వున్నానుకదా. చివరకు ఛలిమిత్రత్వాన్ని పంపాదించానా!

పాకిస్తాన్‌కు హెచ్చరిక

"అమెరికా పార్శ్వంలోని స్థావరాలను గూఢచారి చర్యలకు వినియోగించినందుకు నిరసన ప్రకటించడంద్వారా నిజాయితీ యాపింది.

"పాకిస్తాన్ పనుకు కరోకపంగను వ్యవహరించింది రష్యా చేసిన హెచ్చరికకు పాకిస్తాన్ సమాధానమిస్తు అమెరికకు నిరసన తెలిపినట్లు ఒక చెంప ఇచ్చి పోక చెంప అమెరికా యు-2 విమానం పాకిస్తాన్ స్థావరం నుంచి బయలుదేరలేదని ఖుర్రాయిస్తున్నది ఈ రెండు పాలకుల వ్యవహారం ఎనడగ్గిరి సాగదు. తిను చ్యలు తీసుకోవలసి వుంటుందని ఐక్ ప్రభుత్వానికి చెప్పి వున్నాము.

"ఇటలీ, జపాన్‌లుకూడా బాధ్యత ఎరిగి ప్రవర్తించాలి. అమెరికా గూఢచార విమానాలకు అక్కడ ఏమీ తుంటాయో తెలుసుకోవలసి వుంది.

అంతర్జాతీయ సంబంధాలు

"నిరాయుధీకరణ సమస్య పరిష్కారానికు కొన్ని సానుకూల పరిణామాలు, ఆర్థిక సమస్యలు వచ్చాయి. నిరాయుధీకరణ గురించి ఒప్పందం కుదిరితే అణ్వస్త్ర పరీక్షలను వున్నంగపల్ల పిటి అనుసరం మరో హెచ్చు యుద్ధం నివారించగలదు. నిష్పక్షపాతంగా చర్చలను జరిపి ఒప్పందం ఏర్పాటుచేసుకోవాలి.

"ఐక్ మనకు పూర్వకంగా శాంతి కోరుతున్నారనే ఇప్పటికీ నా అభిప్రాయం. అయితే ఆయనవాంఛ ఒక యిత్తు అమెరికా విధానం మరొకటి అయినా.

"ఐక్ శాంతిని కాంక్షిస్తున్నా పెంటాగన్ మిలిటరీ విధానం పరిస్థితికి కాంక్షిస్తున్నది. ఈ కాలంలో యుద్ధం సర్వనివారణకు దారితీస్తుంది. పరిస్థితికి దారితీయడం ప్రమాదకరం. మోస్కో నగరం ఇప్పటికీ ఉద్దేశం ఇచ్చి అయితే ఐక్ పరాపరి పరిశీలిస్తాడనుకుంటాను.

"అమెరికాలోని గురుతర సమస్యలు గూఢచారి చర్యలను వినియోగించినందుకు నిరసన ప్రకటించడంద్వారా నిజాయితీ యాపింది.

"పాకిస్తాన్ పనుకు కరోకపంగను వ్యవహరించింది రష్యా చేసిన హెచ్చరికకు పాకిస్తాన్ సమాధానమిస్తు అమెరికకు నిరసన తెలిపినట్లు ఒక చెంప ఇచ్చి పోక చెంప అమెరికా యు-2 విమానం పాకిస్తాన్ స్థావరం నుంచి బయలుదేరలేదని ఖుర్రాయిస్తున్నది ఈ రెండు పాలకుల వ్యవహారం ఎనడగ్గిరి సాగదు. తిను చ్యలు తీసుకోవలసి వుంటుందని ఐక్ ప్రభుత్వానికి చెప్పి వున్నాము.

"ఇటలీ, జపాన్‌లుకూడా బాధ్యత ఎరిగి ప్రవర్తించాలి. అమెరికా గూఢచార విమానాలకు అక్కడ ఏమీ తుంటాయో తెలుసుకోవలసి వుంది.

శ్రీ ఐసెన్‌హోవర్ పై నింద లేదు పడకుండా ఉండేందుకు లిగించిన అబద్ధాలను ఆయన వినియోగించుకోవలేదు, పైగా గూఢచారి విమానవిహారానికి తానే ఉత్తరువులు యిచ్చానంటూ ముందుకు వచ్చారు. ఆ సమాచారంగురించి తనకు తెలుసునంటూ ప్రపంచానికి మొదట తెలిపారు.

"ఇక అటువంటి విమానాలను పంపబోమని ఐక్ యిచ్చిన మాట మీద పెట్టి లెడంతి గందరగోళం ఉత్పన్నమవుతున్నది ముందు గూఢచారి విమానాలను పంపడం నిలిపివేయడానికి. తర్వాత ఎలా జరగకుండేటట్లు ఐక్ పంపబోవడం నిలిపివేయడానికి. ఇదంతా చూడబోతే యజమాని శీతకుని లెంపలు వాయించి బుగుపుబ్బులు జేబులో దోపినట్లున్నది.

"ఇదివరకు కచ్చితంగా అమెరికా గూఢచారి విమానాలను ఎగురగొట్టిన పాయింటు మాత్రమే కాదు, అవి మాలా మాలా ఎత్తుగా కళ్లపందుబల్ల కాలుకుల్చలేక పోయాయి.

"గూఢచారి ప్రయోజనం చిట్టబడం కేసేంగుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అంగీకరించి ఆకాశదారుల నిర్బంధాన్ని స్వేచ్ఛాగూడ కరోనా పథకాన్ని నా మిత్రుడు శ్రీ ఐసెన్‌హోవర్ తిరిగి ప్రతిపాదించాలి.

ఈ సందర్భంలో ఒక్క విషయం కూడా ప్రస్తావించాలి. పోవియెట్ సరిహద్దులపై అతిక్రమణను దురాక్రమణగా పరిగణిస్తాము. మా భద్రతకోసం అవసరమైన దళాలను తిప్పుకొంటాము."

ఐక్‌పై నిశిత విమర్శ

"అధినాయక సమావేశంలో పాల్గొనేందుకు సోవియెట్ ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా వున్నది. అయితే గూఢచారి విమానాన్ని సమర్థించి "నా జోకిలు మొదటి గూఢచారిని పేలు" అని సూచించిన అధ్యక్షుడితో మేము చర్చించజాలము.

"గూఢచారి విమానాలను గురించి ఐక్‌కు ముందే ఏమీ తెలియదని ఇప్పటికీ నా నమ్మకం. కాని ఆయన అధ్యక్షుడాయే. తన దేశంలో ఏమి జరుగుతున్నదో తనకే తెలియదని ఎలా ఒప్పుకొంటాడు? తనను ఒప్పుకోనకపోయినా ఐక్‌కు రెండు విధులున్నవన్న సంగతి జ్ఞప్తికి తెస్తాను. అందులో ఒకటి గాల్ఫ్ (ఆట) ఆడడం రెండవది అధ్యక్షుడి విధులు నిర్వహించడం. అయితే ఈ రెండోది మొదటిదానికి అనుబంధం మాత్రమేలెండి!

"ప్రెంచి అధ్యక్షుడు డిగాల్‌తోను బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌తోను నేను ప్రాథమిక సమావేశాలు జరిపినప్పుడు అమెరికా తప్పుపట్టినట్లుగా వారు ఒక్క పరిస్థితిలో వున్నప్పటికీ అధినాయక సమావేశంలో పాల్గొనడంలో వారికి నిజమైన ఆసక్తి వున్నదనుకొన్నాను.

"రష్యాతో అమెరికా ప్రాథమిక సమావేశాన్ని వారు ఏర్పాటుచేసుకున్నారనుకోన్నాను. కాని ఐక్ ఆ అంకాలన్ని పద్ధతిలోనూ చేసుకోదలచలేదు. నేను (కృశ్చేవ్) ఆయనను చూడదలచలేదని ఐక్ చెప్పినట్లుగా విని ఆశ్చర్యపోయాను.

"క్వెంప్ జేవిడ్‌లో నేను ఐక్‌ను కలుసుకొన్నప్పుడే అమెరికా గూఢచారివిమాన సంగతి ప్రస్తావించాలనుకొన్నాను. కాని అప్పుడు ఆయనను నేను "మిత్రమా" అని సంబోధిస్తూ వున్నానుకదా. చివరకు ఛలిమిత్రత్వాన్ని పంపాదించానా!

పాకిస్తాన్‌కు హెచ్చరిక

"అమెరికా పార్శ్వంలోని స్థావరాలను గూఢచారి చర్యలకు

అమెరికా 50-వ రాష్ట్రం అయిన హవాయ్‌నుంచి ఒక సుహృద్భావ ప్రతినిధివర్గం ఈమధ్య రాజధానికి వచ్చింది: ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌ను, ఇతర భారత నాయకులను ఈ ప్రతినిధివర్గ సభ్యులు కలుసుకున్నారు. చిత్రంలో వరసగా: డా॥ రాధాకృష్ణన్, శ్రీ హెర్బర్ట్ కె. హెచ్చి. లీ, శ్రీమతి లీ, శ్రీ పి కహనమోకు రాకుమారుడు వున్నారు.

ఇరాక్ ప్రధాని హత్యాయత్నం

కాశీం వివరణ

బాగ్దాద్, మే 28: దేశంలో పరిస్థితి ఒడుదుడుకు లేకుండా సుస్థిరంగా ఉంటేపక్షంలో, తనను హత్య చేయటానికి యత్నించినవారిపై ధిక్కరణ చుడిన మరణశిక్షలు అమలు జరుగుతాయని ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీమ్ కాసిమ్ హెచ్చరించారు. (గత శుక్రవారం జరిగిన ఈ హత్యాప్రయత్నం సందర్భంలో బాగ్దాద్ ప్రజా న్యాయస్థానం, 17 మందికి మరణశిక్ష విధించివుంది.)

ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన

కృష్ణమీనన్ హితవు

న్యూఢిల్లీ, మే 28: ప్రభుత్వోద్యోగులు క్రమశిక్షణతో ప్రవర్తించటం కొనసాగుతుందని రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్ నేడు తమ కార్యాలయంలోనికి వచ్చిన కొలను పెట్టివారికి హితోపదేశం చేశారు.

కార్యాలయ ఖర్చుల ప్రధాన కార్యాలయంలో పనిచేసే కొందరి సిబ్బంది కుమారు 800 మంది తమ సమస్యలను రక్షణ మంత్రిత్వశాఖ కార్యాలయం నుద్దేశించి పూర్తిగా పంపుగా వచ్చారు. ఉద్యోగ పరిస్థితుల పరిరక్షణలో తమ ఆందోళనను తెలపటానికాను మంత్రి కృష్ణమీనన్‌ను కలుసుకోవాలని కోరారు. వరండాలలోకి వెళ్ళి, మంత్రి కడకుందు నిలబడాలని చేశారు.

శ్రీ మీనన్ బయటికివచ్చి మాకిచ్చిన హితోపదేశం తమ్మర, సిబ్బంది ప్రతినిధులు, మంత్రిగా తెలియజేసి వచ్చి తమను కలుసుకొని మాట్లాడవచ్చునన్నారు.

బియానీపై కేసు ఉపసంహారం

ప్రతిపక్షాధిపతుల అరెస్టు

కరాచీ, మే 28: విదేశ రాష్ట్రపతి కార్యాలయం కొనసాగిన అంతర్జాతీయ నిర్వహిస్తున్న కరాచీ విదర్భ అంతర్జాతీయ శాంతి కార్యాదర్శి సంఘం అధ్యక్షులు శ్రీ బిజీ లాల్ బియానీపై పెట్టిన కేసును కొనసాగిస్తారు. బోలీసులు ఉపసంహరించుకొన్నారు.

ఈ కేసు మే 1-వ ఇక్కడ జరిగిన అల్లర్ల సందర్భంలో ఇండియన్ పీనల్ కోడ్‌లోని 468-వ సెక్షన్ ప్రకారం నమోదుచేయబడింది. అంటే పోలీసులు శ్రీ బియానీపై గృహదహన నేరం ఆరోపించారు.

శ్రీ బియానీపై అనుకూలంగా పోలీసులు, పూర్తిగా పుల్ల ఆధారాన్ని ఉల్లంఘించినందుకూ, కాన్స్టేబుల్ ప్రోత్సహించినందుకూ పెట్టిన ఇంకొక కేసు జూన్ 1 వ విచారణకు రావాల్సివుంది.

ఇది ఇట్లా వుండగా, మే 1 సంఘటనలకు సంబంధించుకొని ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు పురికొల్పుతూ ఒక లేఖను కరాచీ ప్రాంతపు అధ్యక్షులు సంఘటనకు కరాచీ ప్రాంతపు సంఘాలపుల్లో, పత్రికలకు పంపి, మూడ్రోజులక్రితం ఇరాక్ అరెస్టు చేశారు. వారిని పరిమిత లాకప్‌లోనుండి విడిచిపెట్టారు.

నాగాగుట్టలపద్ద చైనావాని అరెస్టు

కోహిమా, మే 28: నాగాగుట్టల జిల్లాలోనున్న తమ పరిపాలనలో ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. ఆయన చైనా వారని అనుమానిస్తున్నారు.

నాగా గుట్టలలో వున్న ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ వద్ద ఇతడిని ప్రశ్నించి, ప్రభుత్వాన్ని వారికి ఎదురుగా పట్టుబడ్డాడట. ఇతడు ఈ ప్రదేశాలకు ఎందుకు వచ్చాడో తెలియజేస్తున్నారు.

సమ్మె సన్నాహాలను ప్రతిఘటించాలి

రైల్వే పనివారి జాతీయ ఫెడరేషన్ వార్షికసభ తీర్మానం

మైసూరు, మే 29: వేతన నిర్ణాయక సంఘం సిఫారసులు అమలు జరిపే సందర్భంలో "కొన్ని పార్టీలు" సర్వవ్యాపిత సమ్మెకు చేస్తున్న సన్నాహాలను రైల్వే పనివారందరూ వ్యతిరేకించాలని రైల్వే పనివారి జాతీయ ఫెడరేషన్ విషయ నిర్ణయ సభవారు ఒక చిత్తు తీర్మానాన్ని ఆమోదించారు.

ఇలాంటి సర్వత్రా తీవ్రమైన పరిణామాలు కలవని, దీనివల్ల దేశక్షేమానికు, రైల్వేపనివారి క్షేమానికు భంగం కలుగుతుందని కూడా ఈ తీర్మానం హెచ్చరిస్తున్నది. వేతన నిర్ణాయక సంఘం సిఫారసులమీద తమసంఘం రైల్వేబోర్డుతో కలిసి చేసిన చర్చలద్వారా సంతృప్తి జరిపించాలని కోరారు. ఇప్పుడీ తీర్మానం సోమవారం సర్వసభ్య సమావేశంలో చర్చకు వస్తుంది.

విషయనిర్ణయ సభవారు ఒకరోజు సమావేశంలో, కార్యవర్గం సిద్ధపరచిన ఆరు చిత్తు తీర్మానాలను ఆమోదించారు. ఇవన్నీ సోమవారంనుంచి జరగనున్న సర్వసభ్య సమావేశంలో చర్చకు రాగలవు. ఈ సమావేశానికి మంత్రి శ్రీ జగజీవన్‌రాం ప్రారంభోపన్యాసం చేస్తారు.

విషయనిర్ణయ సభకు శ్రీ ఎస్. ఆర్. వాసుదేవ అధ్యక్షత వహించారు. దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన దాదాపు 140 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వీరు ఆమోదించిన తీర్మానాలలో ప్రభుత్వరంగంలోని పరిశ్రమలకు సంబంధించిన డోకలేవుంటి. ప్రభుత్వం దీనిలో ఇంకతరగకు అనుసరిస్తున్న విధానానికి అందోళన వ్యక్తంచేసి పలు కొత్త విధానాన్ని అవలంభించాలని కోరారు.

రైల్వే కర్మాగారాలలోను, తదితర ఆఫీసులలోను పనిచుట్టుపక్కల చేయడానికి రకరకాల ప్రోత్సాహాలు వుండడాన్ని అంగీకరిస్తూ కార్మికుల క్షేమాన్ను, ఆరోగ్యం కలుగుటకు తగిన కట్టుబిట్టాలు అవసరమన్నారు.

మరొక తీర్మానంద్వారా కనీస్యాన్ని నిర్ణయించి రైల్వే కార్మికుల ఖండిస్తూ, ప్రధాని నెహ్రూ దీనిపై అనుసరిస్తున్న విధానాన్ని సమర్థించారు.

338 మంది అకాలీల అరెస్టు

తండీకడల, మే 28: ఈ రోజు పొద్దుగుడుకూ రాజధాని కి అందిన సమాచారాన్ని బట్టి మొత్తం 338 మంది అకాలీలు అరెస్టు చేయబడ్డారు.

నిన్నటి అధికారులు మరిచ్చిన సోపదేశ సభ్యులను అరెస్టు చేశారు. వీరిలో ఒకరు కాంగ్రెసుకు చెందినవారు. అంటే ఇంతవరకూ మొత్తం ఆరుగురు శాసన సభ్యులు అరెస్టు అయినట్లు. అమృతసర్‌లో ఇద్దరు అకాలీ అరెస్టు అయినారు. మాస్టర్ తారాసింగ్ కొడుకు శ్రీ జస్వంత్ సింగ్ ఒకరు.

కాంగ్రెస్‌వారి సమావేశం

పంజాబులోని వివిధ జిల్లా కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు ఇవ్వాళ ఇక్కడ సమావేశమై అకాలీల అరెస్టులవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని చర్చించారు. ఈ సమావేశానికి ఇతరులు హెచ్చరికలు జారీచేయలేదు. శాంతి భద్రతలను కాపాడటానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యను వీరు సమర్థించారనీ సమాచారం. నిన్నటివరకు కస్టడీలో వున్న శ్రీ తిలక్ రాజ్ చేతులు నిషేధ ప్రాంతంలో చేసిన దుష్కార్యాన్ని గానీ, ప్రచారాన్ని గానీ ప్రతిఘటించటానికి వీరొక విధులుపెట్ట కార్యక్రమం చేపట్టాలనీ తెలిపింది.

3 వేలమందికి నేత్రచికిత్స

బందరుశిబిరంలో సేవ

బందరు, మే 26: పట్టణ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి (పెద్దదవాఖానా)లోని నేత్ర చికిత్సా విభాగంవారు, రాష్ట్రప్రభుత్వం పంపిన కొందరు నిపుణులతో కలిసి నిర్వహించిన నేత్రచికిత్సా శిబిరంలో ఈ 21 వ తేదీ వరకు 3000 మందికి ఉచితంగా 2550 మందికి మందులు పంపిణీ చేశారు. 878 మందిని శిబిరంలో చేర్చుకొని చికిత్స చేశారు. 259 మంది శస్త్రం చేశారు.

శిబిరం సూపరింటెండెంట్ డా॥ జి రామచంద్రన్, సర్జన్ డా॥ యు ఎస్ రెడ్డి రోగులను ఎంతో శ్రద్ధతో చూస్తున్నారు. సిబ్బంది కలసి కట్టుగా పని చేస్తున్నారు. రోగులసంఖ్య హెచ్చుగా ఉన్నందున ప్రతిరోజూ రాత్రి పొద్దు పోయేవరకు శస్త్ర చికిత్స చేస్తున్నారు. రెయింట్ జాన్స్ అంబులెన్స్ సంఘం కార్యదర్శి శ్రీ ఎం. చంద్రరావు, కృషిఫలితంగా ఎనిమిది వ్యక్తుల చేతకుర్రాండ్రు రోగుల మధ్య ఆయాభాషలకు తీసుకొని వెళ్లటం, రోజు వర్గంలో ప్రాయటం మొదలైన సేవలు చేస్తున్నారు. (స్వ. వి)

చైనా నేపాల్ సరిహద్దు సంఘం

అయిదుగురు సభ్యులతో ఖట్మాండూ బృందం

ఖట్మాండూ, మే 28: చైనా నేపాల్ లక్ష్యం జరిగిన సరిహద్దు ఒప్పందం ప్రకారం నియమించబడిన ఉన్నత సమితి చైనా నేపాల్ సరిహద్దు విచారణ సంఘానికి, నేపాల్ వ్యాపార కార్యదర్శి మాస్టర్ జనరల్ మేజర్ జనరల్ సుమన్ బహదూర్ శ్రేష్ఠ నాయకత్వంలో అయిదుగురు సభ్యులు గల నేపాలీ బృందాన్ని నియమించినట్టు ప్రధానమంత్రి శ్రీ బిశ్వేశ్వర ప్రసాద్ కొయిరాల నేడు వెల్లడించారు. ఈ సభ్యుల జాబితాను పెకింగుకు పంపుతున్నామని, పెకింగ్ సభ్యుల పేర్లు తమకు కూడా అందలేదని ఆయన తెలిపారు.

సమితి విచారణసంఘం తొలి సమావేశం ఖట్మాండూలో జరగుతుందన్నారు.

రాజమండ్రి అల్యూమినియం పోతసామానుల పరిశ్రమసంఘం

రాజమండ్రి, మే 26: పట్టణ అల్యూమినియం పోతసామానుల పరిశ్రమ సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు: అధ్యక్షుడు—శ్రీ వి. అప్పలస్వామి, ఉపాధ్యక్షుడు—శ్రీ ఆర్. శ్రీరాములు, కార్యదర్శి—శ్రీ పి. సూర్యనారాయణ, సంయుక్త కార్యదర్శి—శ్రీ జి. వి. వి. సత్యనారాయణ, సభ్యులు—శ్రీ సూర్యనారాయణ పి. జానయ్యరావు, వి. వెంకటేశం, ఎస్. పోతరాజు, ఎస్. గంగిరెడ్డి, జి అప్పలస్వామి, కె పాపారాజు, ఎ. పాండురాజు, అల్యూమినియం పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు.

ఘరానా దొంగలు

విశాఖపట్నం, మే 29: చిన్న చిన్న గుళికాలనుంచి 67 పౌనుల దొంగలించినవారనే నిందపై పర్వాన్ ఖాన్ సుల్తాన్ (55) ఆయన కుమారుడు పావాలీసుల్తాన్ (22) ఆయన మేనల్లుడు అబ్దుల్ హామీద్ సుల్తాన్‌ను (26) పోలీసులు అరెస్టు చేశారు. విరు భారతీయులు పూర్వపు శిక్షవారులో సుదాంగ వేసుకొని నివసిస్తున్నారు. వీరికి దరాభి 2006 పౌనులు విలువ చేసే కొరు వున్నట్లు వేగ విచారణలో కైట పడింది.

అఖిలభారత కాంగ్రెస్ సంఘం సమావేశాలు

పూనాలో జరుగుతున్న ఏర్పాట్లు

పూనా, మే 28: అఖిలభారత కాంగ్రెస్ సంఘం సమావేశాలు జూన్ 4 నుంచి ఇక్కడ జరగనున్నాయి.

ఆ సంఘం కార్యాలయం 1 వ తేదీ నుంచే ఇక్కడ పనిచేయడం ప్రారంభిస్తుంది. ఈ కార్యాలయాన్ని ఫెర్గూసన్ కాలేజిలో ఏర్పాటుచేస్తున్నారు. ఆ కాలేజి ఆవరణలో సుమారు 6000 మంది హాజరుకావటానికి వీలైన పెండాలు వేస్తున్నారు.

కాంగ్రెస్ కార్య వర్గం 8 వ తేదీన ఇక్కడ సమావేశం కానున్నది. అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి 2 వ తేదీన వస్తున్నారు.

స్వతంత్రపార్టీ ఫలితంగా కాంగ్రెస్ లక్ష్యాలు మారవు

కార్యదర్శి సాదిక్ అలీ ప్రకటన

హైదరాబాదు, మే 28: స్వతంత్రపార్టీ ఆవిర్భవించిన ఫలితంగా కాంగ్రెసు లక్ష్యాలలోగాని విధానములోగాని కించిత్ మార్పు రావలసిన అవసరం లేదని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ చెప్పారు.

స్వతంత్రపార్టీ పుట్టినందువల్ల కాంగ్రెసు ప్రభుత్వ వ్యాపార పథకాలను విమర్శించకున్నదా అని అడుగగా కాంగ్రెసు కార్యదర్శి పై విధముగా చెప్పి దేశ పునర్నిర్మాణ కృషిలో కాంగ్రెసు అనుసరించిన ప్రాతిపదిక సిద్ధాంతాలలో మార్పు ఏమీ లేదని అయన అన్నారు.

ఈ విధానాలను ఆసులు జరుపుటకు సమర్థమైన వ్యవస్థాపక ఏర్పాట్లే ఆలోచనాత్మకముగా వున్నాయి. సమాకాంక్ష పుష్కలమైన పథకాలలో మాకు కొన్ని ఆలోచనలు వున్నాయి. వాని అమలుకు దృష్టి తీసుకోవలసి తత్తిమిత్తి కర్తవ్యము సమాకాంక్ష పుష్కలమైన బాధ్యతగల ప్రజలపైన వుంది. సమాకాంక్ష పుష్కలమైన ప్రయోజనాలను ప్రచారము చేయవలసిన బాధ్యత కాంగ్రెసు వారిపైన వుందని అని శ్రీ సాదిక్ అలీ అన్నారు.

ఎలకుర్రులోని శ్యామలా పాఠశాల వార్షికోత్సవం

ఎలకుర్రు, మే 26: శ్యామలా ధర్మ పాఠశాలోన్నతి పాఠశాల వార్షికోత్సవము ఇటీవల ఆంధ్ర జాతీయ కళాశాల అధ్యాపకుడు శ్రీ ఎ. యస్. అవధాని అధ్యక్షతనిను జరిగినది.

డాక్టరు కుప్పా వేంకటరామశాస్త్రి నిడుమోలు హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ పోపూరి గోపాలకృష్ణ మూర్తి మొదలైన ప్రముఖులు వచ్చారు.

పాఠశాలా మేనేజరు శ్రీ కొత్తపల్లి బుచ్చయ్య జాతీయపతాక ప్రతిష్ఠించారు. పాఠశాల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. పట్టాభిరామయ్య 'శ్యామల' వార్షిక సంచికను ఆవిష్కరించారు. శ్రీ పి. గోపాలకృష్ణమూర్తి విద్యార్థి. విద్యార్థినులకు బహుమతి ప్రదానము చేశారు. అధ్యక్షులు ఇతరులు విద్యావిధానమునందు రాగిగల కృషులను గురించి ఉపన్యసించారు. అనంతరం విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు నాటికలను ప్రదర్శించారు. డాక్టరు కుప్పా వేంకటరామశాస్త్రి సభ్యోక్తి పద్ధతిలో ప్రసంగించారు. ఉత్సవమును జయప్రదముగా జరిపిన వారందరకు ప్రధానోపాధ్యాయుడు కృతజ్ఞతలు తెల్పారు. జాతీయగీతి గానంతో కార్యక్రమం ముగిసింది.

ఇల్లుకూలి ముగ్గురి మృతి

హైదరాబాదు, మే 28: బార్కిబారీ సమీప సరూరునగర్ రాత్రి ఇల్లు కూలి ఒకతుణం ఒక స్త్రీ తరువాతి ఆస్పత్రిలో ఇద్దరుపిల్లలు చనిపోయారు.

బరిపయ్య, కూర్మక్క బారీపిల్లలు వెంకయ్య (8), సుందమ్మ (5) గాఢ నిద్రలోవుండగా అకస్మాత్తుగా ఇంటి కప్పు చిరిగిపడి కుటుంబంపైన పడింది. కూర్మక్క వెంటనే చనిపోయింది. బరిపయ్యను పిల్లల్ని పోలీసులు ఆస్పత్రికి చేర్చగా, కొని పిల్లలు అక్కడే చనిపోయారు.

మొత్తము ఇంటిని పడగొట్టి వేయవలసిందిగా అప్పుడు హైదరాబాద్ కార్పొరేషన్ ఆదేశించింది.

ఓంగోలులో పసిబాలుని దుర్మరణం

ఓంగోలు, మే 26: కొచ్చిన్ కోఫ సమీపంలో మూడు సంవత్సరాల వయస్సుగల పసిబాలుడొకడు ప్రమాదవశాత్తు లారీక్రింద పడి కొద్దిగంటల తరువాత మరణించాడు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. సుబ్బారావు దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి)

తెలుసుకొని బాగుపడండి

దాంపత్యసుఖాలు అనుభవించుచుకూడ, పిల్లలు పుట్టకుండా ప్రపంచంలో అనేక దేశాలలో ప్రముఖ డాక్టర్లు నిషేధించిన, నిషేధించిన 60 వర్షాలు పైన సంతానము ఆపే తెలుగు పుస్తకం పునర్ముద్రణయై అందుబాటులో ఉంది. ఇందులో అపురూపం లేకపోతు గర్భం రాకుండా చేసి 60 వర్షాలు, సుఖ ప్రసవానికి గర్భిణీలకు సులభముగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిబిడ్డలను పుష్టిగా, ఆరోగ్యంగా పెద్ద ఖర్చు లేకుండా పెంచేమార్గాలు బొమ్మలతో సహా ఉన్నాయి. రచన ఎ. యస్ మూర్తి, యం. ఎ. సంతాన సమస్యలు తీర్చటానికి ప్రధానపరిగిన పుస్తకరాజము. ఈ అద్భుతగ్రంథాన్ని మీరు చదివితే లి. వెల రూ. 6-50 పోస్టుఖర్చులు అదనం. శ్రీమూర్తి & వినాయకం" 88 పీటర్సు రోడ్ మద్రాసు-14కు ఉత్తరంవ్రాస్తే వెంటనే మీకు వి. పి. పోస్టుద్వారా పంపబడును. SWASTIK

అమృతాంజనము

నొప్పులతో కూడిన వ్యాధులు ముదరకముందే కుదురుతాయి



అమృతాంజనము బాధను నివారించడమే గాక బాధ కారణాన్ని కూడా నిర్మూలిస్తుంది. ఇది రక్త సంచయాన్ని శమింపజేసి రక్త ప్రవాహాన్ని క్రమపరచుటకు ఉపకరించును. ప్రతిసారి దీనిని అతి కొంచెమే ఉపయోగించవలసి ఉండడంచేత ఒక బుడ్డి నెలలతరబడి వస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-4. బొంబాయి-1 కలకత్తా & న్యూఢిల్లీ

Radios that will Steal any woman's heart



మాడల్ 5663: 7 వాల్వ్. లాంగ్, డ్రైబ్యాటరీ మూవర్ హెడ్ 10½" ఆంబాకారం, అధిక విస్తృత పరమైన మాగ్నెట్ సమాన లౌడ్‌స్పీకర్ ఇండియా అంతట పెరు. 495 నికరం. (బ్యాటరీ లేకుండా)

మాడల్ 5168 పీ. పి. మెయినులకు
మాడల్ 5268 పీ. పి. లేక డి. పి. మెయినులకు
6 వాల్వ్. సేమ్ బ్యాండు రిసీవరు, అతిసమీపము అంతా గాజుతో తయారైన శక్తిగల చిన్న వాల్వులు, అతి అందమైన నవీనమైన, కాబినెట్‌లో బిగింపబడినది ఇండియా అంతటా పెరు. 495 నికరం.

Member of the Radio Manufacturers' Association of India

"His Master's Voice"
OVER 50 YEARS' 'SOUND' EXPERIENCE IN INDIA

అమెరికా సైనిక విమాన విన్యాసాలపై రష్యా వ్యాఖ్య

"పరిస్థితి విషమించి, ఉద్రిక్తత హెచ్చుతుంది": గ్రోమికో ప్రకటన

మాస్కో, మే 28: సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో నేడిక్కడ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అగ్నేయ ఆసియాలో విమానాలకు కాను 120 మైళ్ల పరిధిలో విమానాలను పంపే వారంలో అమెరికా పంపిస్తున్నందుకు "పరిస్థితులను విషమింపజేసి, ఉద్రిక్తతను పెంచడానికి" అది ప్రయత్నిస్తున్నదేనని స్పష్టమౌతున్నదన్నారు.

అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులను పెంచాలనే అమెరికా విధానానికి అనువుగానే ఈ నిర్ణయాన్ని అది చేసిందని చెప్పారు. అమెరికాలో ఇప్పుడున్న ప్రభుత్వాన్ని "సమ్మడానికి వీలుపడని భాగస్వామిగా" పరిగణించారు. అయితే దీనితో సర్వులు మా ప్రభుత్వానికి అవగతమవుతుందని ఒక విలేకరి ప్రశ్నించగా "ప్రస్తుతం కొనసాగుతున్న పనులలో దేనిని ప్రయోగపరచం పుచుండా వుండేదా అనేది అమెరికా మీద ఆధారపడి వుంటుంది." అని ఇలా అన్నారు:

"ఇప్పటి పరిస్థితులనుబట్టి చూస్తే అమెరికా ఒంటిబడికము కోరడం లేదని, కాగా ఒడంబడికకు రాకపోవటానికి తమకు కల అయిష్టతను కప్పిపుచ్చుకొనటానికి, కపటాలు తమలోని మనుషులను విమానాలు నడుపుతున్నట్లు తమ్ముకాలు పన్నుకడుతున్నది. సోవియట్ యూనియన్ పట్ల అమెరికా "ద్వంద్వ విధానాలను కమ్యూనిస్టు వ్యతిరేక ఉద్దేశంతో" అనుసరిస్తున్నది. ఇంతకుముందు వారివద్ద విడిపోవటానికి పరిగణ, గత కొన్ని రోజులుగా దానిని ధృవపరచుకున్నట్టు రుజువు చేసుకున్నది" అని కూడా శ్రీ గ్రోమికో అన్నారు.

విలేకరుల సమావేశానికి ముందు శ్రీ గ్రోమికో క్రాతిమూలక మైన ప్రకటన చదువుతూ సాధారణ విదేశ సంఘటన మీద ఉద్రిక్తత సంఘంలో గత వారంగా జరిగిన చర్చల్ని, "శాంతి స్థితులను అమెరికా దెబ్బతీస్తున్నది" అనేది ప్రపంచానికి స్పష్టమైపోయిందన్నారు. పోరు రాజ్యంపట్ల పెరిగిన సూచనలు, విమానాలు, విధానాలు అమలుపరిస్తున్నటుగా తమకు తెలిసి ప్రకటించుకుంటున్న ప్రభుత్వం సమాలోచనలకు, ఒడంబడికలకు సిద్ధమని ఎన్నిసార్లు అది చెప్పినా, అంగీకారం "నిజాయితీ శూన్యం" అని బేరుగా చెప్పక్కర్లేదన్నారు.

ఆ తరువాతి విలేకరుల అడిగిన ప్రశ్నలకు శ్రీ గ్రోమికో సమాధానం చెప్తూ సమస్యాత్మక అయిన్నప్పటికీ, అమెరికా అధ్యక్షుడు ప్రతిపాదిస్తున్న గగనమార్గాలలో గస్తీ ఏర్పాట్ల పథకానికు తను విముఖత్వం వెల్లడించారు: ఈ ప్రతిపాదనలను పరిస్థితి పరిస్థితి పనుకొంటూ లోపతిగా దిండగల పని మొత్తం కి శ్రీ ఐసెన్‌హోవర్ ప్రకటించారు. ఎమితి ముంగు పెట్టినా, వీని లక్ష్యం మారదు" అని శ్రీ గ్రోమికో ఇప్పుడు వ్యాఖ్యానించారు. ఈ ప్రతిపాదనల గురుత్వాన్ని తగ్గించడానికి, పోవియట్ రష్యా మంచిదనికి, ఆర్థిక సహకారంగా అటం నీ విన్యాసమనికూడా శ్రీ గ్రోమికో అన్నారు.

ఉద్రిక్తతలు రాకుండా మేము పదజాలప్రయోగంవల్ల అంతర్జాతీయంగా ఉద్రిక్తత తగ్గడానికి సహాయం జరగదని భారత ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటన మీద వ్యాఖ్యానించమని ఒక విలేకరి కోరగా, "ఇది మూర్ఖపు కారణం దుర్బుద్ధులు, దుర్మార్గపు కార్యాలు మా ఉద్రిక్తత తగ్గించడానికి సహాయపడవు" అని శ్రీ గ్రోమికో అన్నారు. తాము ఉద్దేశించిన మేము పదాలను వినియోగించినమాట నిజమని, అయితే మర్చిపోడానికి వీలులేని దర్యలద్వారా తాము అమెరికా రెచ్చగొట్టిందంటూ "పారిదర్యలు మా పదప్రయోగాన్ని సమర్థనియంచేశాయి" అని అన్నారు.

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్

పాట్నా, మే 28: రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ రాత్రి పాట్నాలో హిందూ ప్రాంతంలోని ఎయిర్ పోర్టులో ఇక్కడికి తిరిగి వచ్చారు.

రాష్ట్రపతి నేటి పొద్దుపోయేవేళ అక్కడికి వెళ్ళారు.

పరిశుభ్రంగాను, ఆరోగ్యంగాను, వుండండి...



ఆరోగ్యంకోసం, శరీర పరిశుభ్రతకోసం

నహాన్

అంటునిరోధక సబ్బుతో రోజూ స్నానం చేయండి

టాటా ఉత్పత్తి

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetey Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phones: Madras 2544 & 21747 Hyderabad: 5703.